# అల్లిపూల వెన్నెల Lyrics in Telugu

అల్లిపూల వెన్నెల చెరువులోన కురవగా
పూలకింద్ర ధనస్సులు నేలమీద నిలవగా
కొమ్మలన్ని అమ్మని వేల పూలు విరియగా
పుట్టమన్ను మట్టిలో మట్టి గౌరి పుట్టగా
అల్లిపూల వెన్నెల చెరువులోన కురవగా

తరలివచ్చే తంగెడు తనకు పట్టు చీరగా
రవికెలోన తామర పువ్వులన్ని మారగా

తనువుకేమో గుమ్మడి బంధమయ్యి నిలువునా
పొద్దుపొడుపు దిద్ది నీ నుదుటి మీద కుంకుమ
ఊలితల్లి గొంతులో కోయిలమ్మ కూయగా
తెలంగాణ కొచ్చెనే బతుకమ్మ పండుగా

కమ్మ గుండె గూటికి ఆడపడచు ఆటకి
గునుగు పూల తోటకి ఏనుగు మీద తేగకి
ఏరువాక ఎదలకి ఏటిలోని అలలకి
కట్ల పూల కళ్ళకి కానుకయ్యి పల్లకి

తరలి తరలి వచ్చెనే బతుకమ్మ
వరదలపై తరలిపోవు తన జన్మ

మెట్టినింటి పిలుపుతో వెళ్లిపోయే చెల్లెలా
జ్ఞాపకాల బరువులో చెమ్మగిల్లె తల్లిలా
ఆడబిడ్డ చెయ్యని తల్లి తల్లి గడపని
దాటిపోయే నీటిలో ఒదిగిపోయె వేళలో

సాగనంపి చెల్లెలు చెరువు కొమ్మ చివరలో
మరల మరలి రమ్మని బతుకమ్మని వీడగా

అల్లిపూల వెన్నెల చెరువులోన కురవగా
పూలకింద్ర ధనస్సులే నేలమీద నిలవగా
భారత్లిరిక్స్.కోమ్
కొమ్మలన్ని అమ్మని వేల పూలు విరియగా
పుట్టమన్ను మట్టిలో మట్టి గౌరి పుట్టగా

సైసై హయ్ హయ్
సైసై హయ్ హయ్
సైసై హయ్ హయ్
ఆ ఆ ఆఆ.

*More Lyrics from [Aditya Music]*